# ఎర్రదీపాలు

రచన:
శ్రీ ఎం. శ్రీనివాస్.

అక్కడి గడప గడపకు ఒక వనిత నిలబడివుంది. వనితకు వ్యధలు ముఖంమీద నీడలుగా కదులుతున్నాయి. అందరి కన్నులలో ఎదో తెలియని వేలితి. ఆ వేలితి కన్నీరు, ఆ కన్నీటిలో ఎన్నో భాషలకర్థలు నిలిచివున్నాయి. ఆవీధిలో కొంత వెలుతురించె చంద్రకాంతి లేకున్న గాని, అప్యాయతపరిచే గోరంతదీపాలు అక్కడి ప్రతిగడప ముందు నిలబడివుంది.

'అవే చీకటిమాటున సిరిమల్లెలు.'

'అక్కడివన్ని వేశ్యగృహాలు. అక్కడ నిలచుని వున్న వారందరు వేశ్యలు. కావాలని ఆవృత్తిలో అందరు దిగలేదు. పరిస్థితుల ప్రభావం. కాలం నిర్ణయంప్రకారం కట్టుబడివున్నారు. అక్కడున్న ప్రతిపడుచుకు ఒక కథ వుంది. ఆ కథమాటున ఒక అమృతహృదయం వుంది.

న్యాయంగా జీవితంతో పోరాటం చెయ్యలేక, చట్టానికి వ్యతిరేకంగా, చీకటిలో చిరుదీపాలుగా వెలుగుచు, కామంతోవున్న మాగాడిముందు శిల్పంగా నిలబడుతుంది. కసిగా కామంతోవున్న మగాడు పశువులా ప్రవర్తిస్తాడు. ఆ అబల గుండెల్లో ఎన్ని అగ్నిఖణాలు వున్నాయి. తెలుసుకోలేక, యింక ఆ గగనానికి మనిషి ఎదగలేక- మనిషి పశువుగా స్థానం నిలబెట్టుకొన్నాడు.

'ఆడదాన్ని ఆడదిగా ఈసమాజం ఎన్నడు గుర్తిస్తుందో తెలియదు.'

'ఈ వేడిసెగల గాలులకు ఎన్నో లేతఅకులు రాలుతున్నాయి.'

ఆవీధిలో ప్రతియింటిముందు ఒకపడుచు. ఆ పడుచుతో పాటు వచ్చినవారిని 'అల్లుడు' అని పిలుస్తూ ముందు డబ్బు తీసుకొంటు లోపలికి పొమ్మంటుంది ఒక ముసలిది.

యిది రోజూ జరుగుతున్నది ఆవీధిలో.

ఆరోజు స్నేహితులిద్దరు ఆవీధిలోకి వచ్చారు. కొంచెం తాగినట్టు వున్నారు. అటు, ఇటు కదులుతున్నారు. యిద్దరు ఆస్తిపరులే; ఎవరికి ఏలోటులేదు. యిద్దరు ముందుకు నడుస్తున్నారు.

ఆమౌనాన్ని భంగంచేస్తూ ఒక స్నేహితుడు నోరు కదిపాడు.

ఈరోజు ఏచుక్క దగ్గిరికి రా....కిరణ్.

నువ్వెక్కడికి వెలుతావు. స్నేహితున్ని అడిగాడు కిరణ్.

నేను రోజు వెళ్ళేచోటికి....బదులు పలికాడు ఇంకో స్నేహితుడు సుందరం.

అలాగా....అయితే నేను ఈరోజు వేరేచుక్కను చూసుకొంటాను.

సరే; నీయిష్టం అన్నాడు సుందరం.

యిద్దరు ముందుకు నడుస్తున్నారు.

అంతటా....

కిరణ్ అల్లుడు యిక్కడికిరా. కొత్త చిలుక....అంటు ఒక యింటిముందువున్న ముసలిది పిలిచింది.

ఆరే; సుందరం నువ్వెల్లు, నేను ఆ కొత్త చిలకను చూసివస్తాను. అంటూ స్నేహితున్ని పంపివేసాడు.

కిరణ్ ఆ ముసలిదానివద్దకు చేరుకున్నాడు.

'కొత్తచిలుక రేటెంతేమిటి.' అంటూ ముసలిదాన్ని అడిగాడు కిరణ్.

'రేటులేముంది అల్లుడు, మామూలేగా....అందులో ఈ కొత్త చిలకను ఎవ్వరు బోణీ చెయ్యలేదు. నువ్వే బోణీ, నీకు నచ్చితే బుక్ చేసుకో!' అంటూ తిన్నగా జేబు పైసలు మీద దృష్టిపెడుతూ అంది ముసలిది.

కిరణ్ కొన్ని రూపాయలనోట్లు ముసలిదానిచేతిలో పెట్టాడు.

ముసలిది మురిసిపోయి ముందుకు దారిచూపింది, నడుచుకుంటూ అక్కడినుండి వెళ్లిపోయింది ముసలిది.

అది వారి ఆనవాయితి. తిరిగి ఓక గంట తరువాత వస్తుంది. ఈ అలవాటు అక్కడివారందరికి వుంది. గిరాకి వస్తే డబ్బు తీసుకొని అక్కడినుండి తప్పుకుంటారు. పోలీసులు వస్తారని భయం.

'వేశ్యకుకూడ కొన్నిసమయాలు వున్నాయన్నది యిక్కడివారిని చూస్తే తెలుస్తుంది.

అయిన వేశ్యకు రెస్టు అంటే ఆశ్చర్యపోతుంటాం.

నిజానికి రెస్టు ప్రతిజీవికి అవసరం. అది లేకపోతే తృప్తి అనేపదానికి అర్థం వుండదు.

'జీవితాన్ని కొన్నిరోజులు అనుభవించిన వ్యక్తికి చావు అనేది రెస్టు.'

'పగలుపూట తిరిగి తిరిగి అలసిపోయిన సూర్యుడికి రాత్రివేళ రెస్టు.'

'అలాగే ప్రొద్దంతా భక్తులకు దర్శనమిచ్చిన దేవునికి కూడ రాత్రివేళ రెస్టు.'

యిలాగే రాత్రంతా చికటిలో వుండిపోయిన వేశ్యకు రెస్టు అంటే అంతటా ముక్కుమీద వేలు వేసుకొనిచూస్తారు. శరీరాన్ని అమ్ముకునేదానికి రెస్టు ఏమిటి అని....'

కిరణ్ లోపలికి అడుగుపెట్టాడు. అతని ఆశ్చర్యానికి అంతులేదు. 'ఎల్లోరా గుహలా చెక్కిన శిల్పిలా వుంది ఆమె అందం రూపం' కృష్ణ కావేరిలా ఒంపులు తిరిగిన అనువైన నడుము. ముట్టుకుంటె మాసిపోయేలావున్న నింగి లాంటి బుగ్గలు, శివధనుస్సువలె వంకరతిరిగివ ఆ కను బొమల నయనాలు, చిలిపిగా కవ్వించే ఆ సోయాగాల చిలిపి కళ్ళు, ఆకాశం తారలు నుదురుమీద జల జల జారే తారవలె వెలిగిపోయే బొట్టు. అప్సరకన్యలా వున్న అమె అందాన్ని చూస్తుంటే కిరణ్ మనస్సు అదుపు తప్పుకుంది. ఎందరినో ఆడవారిని చూసాడు. కాని యిలాంటి అంద మైనకన్యను చూడడం యిదే మొదలు.

'రెండు అడుగులు ముందుకువేసి అమె ముందుకు చేరాడు.'

ఆమె భయంతో రెండు అడుగులు వెనకకు వేసింది.

ఆశ్చర్యంగా ఆమె కళ్ళలోకి సూటిగా చూశాడు కిరణ్.

ఆకళ్ళలో, అమాయకత్వం దాగుంది. ఆ చూపులో ఎన్నో మూగఅర్థాలు దాగివున్నాయి. కిరణ్‌కు ఎందుకొ ఆమెను తాకాలనిపించలేదు. ఆమె అమాయకత్వం నిండి వున్న ఆ అధరాలను అందుకోవాలనిపించుకోలేదు.

కిరణ్ హృదయంలో దాగివున్నది, ఎదో బయటకు వస్తుంది, అతనికళ్ళు ఆప్యాయంగా పలకరిస్తున్నాయి. అందిన అందాన్ని డబ్బుతో కొనగల కిరణ్ మనస్సు యిప్పుడు ఏదోతెలియని అనురాగం తెలుపుతుంది. మనసు కందనిమార్గాన నిలిచింది. మమతతో మనస్సు పలకరించా లని పెదవి కదులుతుంది.

నీపేరు....అడిగాడు కిరణ్.

ఆమెకళ్ళు అదురుతున్నాయి. వేటగాడు పాలుపడిన లేడిపిల్ల ఎలా వుంటుందో, అలావుంది ఆమె మనస్సు,

నీపేరు....కొంచెం గొంతుపెంచి అడిగాడు.

జ్యోతి ...తడబడుతునే బదులు పలికింది.

జ్యోతి మనస్సులోనే ఒకసారి తలుచుకున్నాడు?

నీకు ఎవరు లేరా? అంటూ మళ్లీ అడిగాడు కిరణ్.

'ఎవరు లేరు' అన్నట్లు తల వూపింది.




కావలెను

మా చేత తయారించు అత్యుత్తమమైన జంకాళాలు, బెడ్‌షీట్లకు ఆర్డరు బుక్ చేయుటకు కొత్త కమిషన్ ఏజెంట్లు కావలెను.

మీకు కావలసిన వాటికి మా అధికారం పొందియున్న ఏజెంట్ల వద్ద ఆర్డరివ్వండి.

: Mfrs :

**Nandakumar Industrials**

P. B. No. 57 : : BHAVANI - 638 302.

ఆ కళ్ళలోనుండి కన్నీరుచుక్కలు దీపం వెలుతురుకు స్వర్ణంలా మెరుస్తూ నేలను తాకుతున్నాయి.

ఆమె కన్నీరుచూపి కిరణ్ బాధపడ్డాడు.

ఆమె ముందు నడిచాడు కిరణ్. జ్యోతి భయంతో శిలలా నిలబడింది.

'సాని గుడిసెలో యిలా రోజుకు ఎంతమందిని ఆనంద పరచాలో, యిలా ఎందరిచేతులలో నలిగిపోవాలో, ఆలోచిస్తేనే వణుకుపుడుతుంది జ్యోతికి.'

కిరణ్ జ్యోతి భుజంమీద చేయివేసాడు. అలాగే నడుం క్రింద చేతులేపి ఆమెతలను పైకెత్తాడు.

జ్యోతికళ్ళు భయంతో దుఃఖంతో ఎర్రగా మారిపోయి గాలికి కదిలిన ఆకులా కదులుతుంది.

కిరణ్ మనస్సు మంచులా కరిగింది.

'భయపడకు నేనేం చెయ్యను' అంటూ జ్యోతి కంటి నీరు తుడిపి బయటకు వచ్చాడు.

జ్యోతి మౌనంగా గుండెలనిండా ఊపిరి పీల్చుకుంది. కాని ఆశ్చర్యం మనస్సును కదుపుతుంది. ఆమె అనుకున్నది ఒకటి. జరిగింది మరోటి.

'ఒళ్ళమ్ముకునే ఆడదానిమీద సానుభూతి చూపడం ఈ మనుషుల కుందా?'

ఒక మగవాడు లోపలికిరాగానే, నిన్ను ముట్టుకున్నా, చిలిపిగా ముద్దు పెట్టుకున్నా, చీర విప్పినా సిగ్గు పడకుండా, వచ్చినవాడిని అన్నివిధాలుగా ఆనందపరచమంది ముసలమ్మ. కాని ముసలమ్మ మాటలకు విరుద్ధంగా జరిగింది. 'శీలమనే పదం చెరపకుండా, చిందిన కన్నీటి జల్లును తుడిచి మరి వెళ్ళిపోయాడు.

అతను ఎవరు ...? ఏలాంటివాడైన అతనికి కోటి నమస్కారాలు.

జ్యోతి మనస్సులోనే 'కిరణ్'కు అభినందనలు తెలిపింది.

బయటకు వెళ్ళిన కిరణ్ ముసలమ్మకు మరికొన్ని రూపాయలు యిచ్చి జ్యోతిని బుక్ చేసుకొన్నాడు.

* * *

మూడుతరాలుతిన్నా తరగని ఆస్తివుంది కిరణ్‌కు. కన్నవారు కొన్ని నెలలక్రితమే దూరమైపోయారు. హృదయంలో గుప్తంగా దాచుకున్న ప్రేయసి పెళ్ళిగడియ దగ్గర పడ్డ తరుణంలో కాలం కాటు వెయ్యడంతో ప్రేమకు వ్యాప్తిచెప్పి అందని అనంతిసూద నదీతీరాలకు ఎవరికి దొరకనిచోటుకు వెళ్ళిపోయింది. పట్టుమని పదహారేళ్ల నిండని ప్రేయసి కిరణ్‌ను ఒంటరిగావదలి వెళ్ళిపోయింది. చేతికందే ప్రేయసి చేజారిపోతే ఎంతటిబాధను అనుభవించాలో నిజమైన ప్రేమికులకు తెలుసు.

'విధి గీసిన గీతకు కట్టుబడి ఉండికపోతే సృష్టి తిరగబడుతుంది। అనురాగాన్ని చంపుకోలేక, మమతను విడనాడలేక ఒంటరిబ్రతుకుకు తోడులేక పిచ్చివాడుగా పిచ్చి అలవాట్లకు చేరువయ్యాడు. యిప్పుడు అతను ఏదిచేసిన అడిగేవారు లేరు. కనులకడ్డంగా నోట్లకట్టలు అడ్డు వుండడంతో వ్యభిచారగృహాలకుకూడ మనస్సు మల్లింది. ఆక్కడ అతనికి ఆనందం దొరుకుతుంది. పెంచుకున్న అనురాగం పంచుకునేవారు ఎవరు లేక గుండె బరువుగా మిగిలింది.

కిరణ్ అలోచనలతో సతమతమౌతున్నాడు. తొలిసారిగా పరిచయం కుదిరిన జ్యోతి కనులముందు కదులుతుంది. ఎందరినో చూచాడు. కాని అతని అంతరంగానికి ఎవరూ తట్టుకోలేకపోయారు. కాని ఈ జ్యోతి కళ్ళలో ఎవో ఆశాకిరణం నన్ను కదిలిస్తుంది. జ్యోతిని చూడాలని మనస్సు వురకలు వేస్తుంది. ఎందుకో ఏమిటో మాట్లాడాలని హృదయం తహతహలాడుతుంది, ఎన్నడులేని ఈ


సరస్వతి బనియన్లు అత్యుత్తమమైనది.




Phone : 20824

**SARASWATHI BANIAN Co.**

Kamaraj Road,

THIRUPUR - 638 604.

హృదయంలో ఆశలతో ఏదో అలజడి జరుగుతుంది. తనువులోని ఏదో తనువు ఆమెను పొందాలని కోరుతుంది, 'శారీరకంగా కాదు, మానసింగా' ఆమెకు చేరువకావాలని బండబారిన మనస్సుకు చలనం కలుగుతుంది.

'ఒక వేశ్యను కోరుకోవడం తప్పా! వేశ్య ఆడది కాదా! వేశ్యంటే మరి అందరిదృష్టిలో చులకన ఎందుకు! యిన్నిరోజులు నేనుకూడ అలాగే వాంచించాను, కాని ఈ జ్యోతిని చూస్తుంటే అందరిలాంటి వేశ్యలా కనిపించడం లేదు. యిదివరకు ఎక్కడ అనుభవంలేదు. ఆమె ముఖం చూస్తూనే తెలుస్తుంది.

మరి ఎందుకు ఈ వూబిలోకి దిగింది. ఎందుకు వేశ్యగా దిగజారింది. ఎదో జరిగింది. కిరణ్ మనస్సు ఆమె అంతరంగికభావన తెలుసుకోవాలని అనుకొన్నాడు. ఆ ఆలోచన రాగానే మనస్సు కొంత కుదుటపడింది.

సుందర్ రావడంతో ఆలోచనలు విరమించుకొన్నాడు.

'ఏంరా! ఏంచేస్తున్నావు!' సుందరం నవ్వుకుంటూనే అడిగాడు.

Swarga IS: 4964/80 ISI
BOSS IS: 4964/80 ISI SWARGA
స్వర్గా వారి అత్యుత్తమమైన తయారింపులు.
* ఖాస్ * కూల్‌టెక్స్ * తెలుగు
* టెరెక్స్ * స్వర్గ * I C I.
మీరు బనియన్లు కొనే ముందు స్వర్గామార్కును చూచి కొనండి.
—— తయారించువారు ——
SWARGA KNITTING CO.,
TIRUPUR - 638 602.
Telangana Sole Selling Agents
RAVI TEXTILES AGENCY
Peddapalli - 505 172,

'చెయ్యడానికి ఏముందిరా! తరగని ఆస్తివుంది. కాని ఆప్యాయంగా అనురాగాన్ని పంచుకొనే మనుషులు లేరు. కొంచెం నిట్టూర్పుతో అన్నాడు కిరణ్.

సుందరంకు వింతగా అనిపించింది. ఏమిటి! ఈరోజు వీడు వింతగా మాట్లాడుతున్నాడే!

'ఏమిటిరా! ఈరోజు వింతగా మాట్లాడుతున్నావు. ఆ ముఖం అలా దిగులుగా వుందేమిటి!'

'అబ్బే, ఏంలేదురా! ఎదో ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతే! కంగారుపడుతూ అన్నాడు కిరణ్.

సుందరానికి అర్థమైపోయింది. వీడు ఎందుకిలా ముభావంగా వున్నాడన్నది.

'కిరణ్ మళ్ళీ నీ ప్రేయసిగురించి ఆలోచిస్తున్నావా!'

అవునురా! మరిచిపోదాం అనుకున్నా మరిచిపోలేక పోతున్నాను.

'సాలె బోసి సంసారంకు అబ్బుకోవాలని మనసార అనుకున్నాను. కాని ప్రాడెకట్టి సమాధి చేస్తానని కలలో కూడా అనుకోలేదు. కిరణ్ కళ్ళు కన్నీటితో నిండి పోయింది.

ఛీ! ఏడుస్తున్నావురా! మనకు అందనివారిని అందుకోవాలనుకోవడం పొరపాటు. ఒకవేళ అందుకున్నా అది మన అదృష్టానికి మనదిష్టి తగులుతుంది.

కిరణ్ మనం విధి ఆడించే నాటకానికి పాత్రదారులం కాని సూత్రధారులం కాదు, ఒకవేళ సూత్రధారి ఒక పాత్రధారి అయిన ఆదేఆటకు అర్థం తెలియదు.

అరె! కిరణ్ గడిచిపోయినదాన్ని నేమరు చేసుకునే కన్నా, ముందున్నరోజును అనుభవించడం మంచిది. పోయినవారు తిరిగిరారు. వున్నవారు ఎన్నడో ఒకనాడు పోకమానరు. అందుకే వున్నన్నిరోజులు అందిన ఆనందాన్ని తీర్చుకొందాం రా.....పోదాం అంటూ కిరణ్ చేతి నందుకున్నాడు సుందరం.

ఎక్కడికిరా; ...

సుందరం ఈసారి చాల ఆశ్చర్యపోయాడు. రోజు నేను రాగానే నావెంట వచ్చేవాడు, యీరోజు 'ఎక్కడికి' అంటున్నాడు.

కిరణ్ కళ్ళలోకి సూటిగా చూస్తూ 'ఎక్కడికేమిటిరా.., క్లబ్‌కు ఆలోచిస్తునే అన్నాడు.

సారీరా! ఈరోజు రాలేను, నువ్వెళ్ళుఅంటూ సుందరం చేతిని విడిపించుకున్నాడు.

ఏమిటోరా! నీవు ఈ రోజు వింతగా కనిపిస్తున్నావు. సరే, నీయిష్టం, నే వెలుతున్నాను, కాని ఒకవిషయం, 'జరిగిపోయిన జ్ఞాపకాలచినుకులను తలుచుకునేకన్నా యెదురుగావుండే ఆనందాన్ని అనుభవించు' అంటు సుందరం అక్కడినుండి వెళ్ళిపోయాడు.

సుందరం చిల్లరగా తిరిగేవ్యక్తి అయినా స్నేహానికి ప్రాణమిస్తాడు. ఎన్ని చెడుచోట్లకు అలవాటువున్నా ఎదుటి వ్యక్తిని చెడుగా మారనివ్వడు. ఏదయిన కష్టంలోవుంటే తనకు తోచినసహాయం ఏ స్వార్థంలేకుండా చేస్తాడు. యితరులకు మంచి బోధించి తాను మంచిగా నడువలేని వింత వ్యక్తిత్వంకలిగిన వ్యక్తి ఈ సుందరం. అందులో కిరణ్ అంటే ప్రాణం.

* * *

కిరణ్ జ్యోతిదగ్గరకు చేరుకున్నాడు. కిరణ్‌ను చూడగానే కూర్చున్న జ్యోతి లేచినిలబడింది. ఆ పాలరాతి బొమ్మను చూస్తుంటే ఎంత ఓపికవున్నవ్యక్తికైన తప్పదు మనోవేదన. అయినా కిరణ్ మనస్సును అదుపులో పెట్టుకొన్నాడు.

ఆమె అదుపులోని ఆదరాలన్ని ఆత్మను చంపుకొన్నట్టు వున్నాయి. మూగగా నేలను చూస్తూ నిలబడింది జ్యోతి.

యిప్పుడు జ్యోతిలో భయం లేదు. కొంచెం ధైర్యంగానే వుంది. కిరణ్ ఏమీ చెయ్యడని ఆమె హృదయం చెపుతుంది.

మౌనంగావున్న కిరణ్ నోరు కదిపాడు.

'జ్యోతి నన్నుచూస్తే ఏమనిపిస్తుంది' సూటిగా చూస్తూ అడిగాడు.

ఆ ఊహించని ప్రశ్నకు బిత్తరపడింది. రోజు వస్తున్నాడు. కాని ఏనాడు నన్ను ప్రశ్నించలేదు. మొదటినాడు తప్ప యింకెన్నడు నన్ను ముట్టుకోలేదు ఆలోచనతో ఆశ్చర్యంగా అతనివంకే చూస్తుంది.

'ఏం; జ్యోతి ఏం మాట్లాడవేమి?'

'ఏమండీ! ఎక్కడో కొండలమీద దేవుడిని పూజించే బదులు, నాయెదురుగా నేవున్న మిమ్మల్ని పూజించాలనిపిస్తుంది.' కిరణ్ కళ్ళలోకిచూస్తూ బదులు పలికింది జ్యోతి.

'అయితే ఈదేవుడు నిన్ను తనయింటికి తీసుకొని వెలుతానంటుంది! నీ అభిప్రాయం ఏదో ఆశతో అడిగాడు కిరణ్.

జ్యోతి హృదయం కలవరపడింది. ఆమాట అడిగినందుకు ఒక్కసారిగా అతని అమాయకత్వం నిండిన కళ్ళలోకి చూసింది. ఆ కళ్ళలో స్వార్థం లేదు! సానుభూతి

*With best compliments from :*

**PRINTOSTIK,**
**Designers and Screen Printers,**
**67, Perumal Mudali St.,**
**Royapetah, Madras-600 014.**
**Phone: 81753**

**MANUFACTURERS OF PVC STICKERS, TIN BOARDS, PRICE-LABLES, DEALER BOARDS Etc.,**

వుంది. అతని అమాయకత్వం, నిండిన ఆ స్వార్థహృదయాన్ని ఆసరగా జేసుకొని అతనితోవెళ్ళి అతని ప్రతిష్ఠకు కలంకం తీసుకొనిరావడం యిష్టం లేకపోయింది. ఆలోచనతో మిగిలింది జ్యోతి.

'ఏమిటి! జ్యోతి ఆలోచిస్తున్నావు. నాకోరిక తీర్చలేవా! అని ఆరిపోయిన గొంతుతో అడుగుతున్నాడు కిరణ్.

'ఏమండి, మీరు ఏం మాట్లాడుతున్నారు: జ్యోతి కన్నీరు బుగ్గలమీదినుండి జారుతుండగా అడుగుతుంది.

'అవును జ్యోతి, అన్ని ఆలోచించే యీ నిర్ణయానికి వచ్చాను. ఈ తోడులేని బ్రతుకుకు ఒక తోడుగా నిలవాలని, నీపొందు నాకు చేరువ కావాలని, నాకంటికి రెప్పగా వుండాలని ఈ హృదయం తహతహ లాడుతుంది.

ఆ వేదనతోకూడిన పదాలు కిరణ్ నోటినుండి బయట పడ్డాయి.

'ఏమండి, ఒక్కసారి ఆలోచించండి.' ఈ సమాజం, ఈ సంఘం ఏమంటుందో? ఒక్కసారి ఆలోచించండి! సానికొంపలో వుండే నేను సంసారి కొంపలోకి వస్తే ఈ లోకం మీమీద చెరగనిముద్ర వేస్తుంది, పిచ్చిగా నవ్వుతుంది. కాకుల్లా పొడుస్తుంది. అయిన మీరు నాలో ఏమి

Phone: 22465

మా తయారింపులు:—

* డాక్టర్, * ఏర్‌కూల్,
* గోల్డ్‌విన్, * లైఫ్,
* టిప్‌టాప్, * ఐలెట్.

Regd No. 306 682

TURKEY KNITTERS
Lakshminagar Tirupur - 638 602.

చూసి నాతోడు కోరుకొంటున్నారు. అందులో నేను వేశ్య ను. ఎందరో కాముకుల కామాగ్నికి యిక్కడా, ఈ వీధి లోని మేమందరం పువ్వులం. రోజుకో కొత్తరకం పువ్వు లు; మేము ఎవరికి కొత్తకాదు. కాని మాదగ్గరికి వచ్చేవారు కొత్తవారు. అందుకే ప్రతివ్యక్తికి మేము కొత్తరకం పువ్వులా వాడిపోని పువ్వులం.

'ఏమండి; ఈసమాజంలో నిండా ముత్తయిదువ సాని దండి!' ఎన్నడు చెదిరిపోని ముత్తయిదువతనం సానిదాని దగ్గర వుంది. 'పసుపు కుంకుమలు, మల్లెపూలు, పట్టు చీరెలు, పాదానికి పారణి యివన్నీ సాని ముత్తయిదువకు గుర్తు;

'నిజానికి ముత్తయిదువతనం చిరుకాలంగా చెదిరిపోనిదే సానిది.'

'ఏమండి; యిక్కడ వీధిలో ప్రతిగడపముందు ఒక ముత్తయిదువ వుంటుంది. ప్రతియింట్లో లక్ష్మి తాండ విస్తుంది. కాని 'ప్రపంచందృష్టిలో సానిది', 'సమాజం దృష్టిలో పతిత , 'సంఘందృష్టిలో చెడిన ఆడది', కాని సహజంగా ఆలోచిస్తే ముండబోసింది ఈదేశం. గొంతులో గూడు కట్టుకొన్నవన్నీ జ్యోతి గుండెలనుండి బయట పడింది. జ్యోతి కళ్ళలోనుండి కన్నీరు ఆగకుండా కారు తుంది.

కిరణ్‌కు ఆమె ఆవేదన ఏమిటో అర్థమైపోయింది.

జ్యోతి నిన్ను నేను అర్థం చేసుకోగలను. కాని నేను సంఘానికి, సమాజానికి నేను భయపడను. నిన్ను ఎవరు ఏవిధంగా భావించినా నాకు నష్టంలేదు. కాని నువ్వుమాత్రం నాకు దూరం కావద్దు. అదే నాకోరిక. జ్యోతి నీకు ఏబాధ కలగకుండా చూసుకొంటాను. నువ్వు నన్నువిడిచి వెళ్ళ వద్దు. మూగగా రోధిస్తున్నాడు. అతని అంతరంగ హృద యానికి ఏమని కృతజ్ఞతలు తెలుపాలో తెలియడం లేదు. 'ఇక్కడ నేను ఆక్కడి పువ్వులై అతనికి చేరువకావడం; ఆలోచిస్తేనే జ్యోతి మనస్సులో అలజడి జరుగుతుంది.

'ఏమిటి జ్యోతి, ఏం మాట్లాడవు.'

'ఏం మాట్లాడనండి; మీ అంతటిమనిషికి ఒక తోడుగా నిలవడం ఏజన్మలో చేసుకొన్నపుణ్యమో. ఎన్నిజన్మలెత్తినా మీరుణం తీర్చుకోను.'

'అంటే నీకిష్టమేన జ్యోతి.'

మౌనంగా నిలుచుంది జ్యోతి.

కిరణ్ మనస్సు ఆనందంతో పురకలు వేసింది. తెలి యని ఆనందంతో ఊపిరాడని కౌగిలిలో ముంచాడు జ్యోతిని

తొలికౌగిలి యింత తియ్యగా వుంటుందని, మగాడి స్పర్శ యింత వెచ్చగుంటుందని, తెలియనిజ్యోతి సిగ్గుతో తనువు మందారరూపం దాల్చింది. పెదవులు కదలికలేక కదులుతున్నాయి.

కడలి తరంగం వొడ్డున కౌగిలించుకొంటుంది. చిగురు టాకులు చిలిపిగా కదులుతున్నాయి. కుసుమంబున అను రాగాలు కష్టాలప్రశ్నలు వేసుకొంటున్నాయి. జ్యోతి తెలి యని అనుభూతితో కిరణ్ గుండెలోకి గువ్వలా ఒరిగి పోయింది.

'కిరణ్ పాలిట జ్యోతిగా మిగిలింది ఈ జ్యోతి.

ఆరోజే ముసలమ్మను ఒప్పించి కొంతడబ్బు చేతిలో పెట్టి జ్యోతిని తనవెంట యింటికి తీసుకొనిపోయాడు కిరణ్.

* * *

సుందరం యింట్లోకి అడుగుపెట్టగానే ఎవరో తెలియని ఆడమనిషి ఎదురుగా కూర్చొనివుంది. సుందరానికి ఆశ్చ ర్యం కలిగింది. తరువాత తిన్నగా అనుమానంకూడ పడ్డాడు. యిది కిరణ్ యిల్లేన లేక యింకొకరి యిల్లా.

అంతలోనే కిరణ్ లోపలి గదినుండి బయటకు వచ్చాడు.

అరె!....సుందరం ఎప్పుడొచ్చావురా! ఆప్యాయంగా స్నేహితుడ్ని పలకరించాడు.

యిప్పుడే వచ్చానురా! ఆశ్చర్యంనుండి తేరుకుంటు బదులు చెప్పాడు.

జ్యోతి ఓ అపరిచితవ్యక్తి రావడంతో యింట్లోకి వెళ్ళింది.

అవునురా కిరణ్. యింతకి ఆ ఆడమనిషి ఎవరురా?

ఓః ఆమెనా, చెపుతాను. అలా కూర్చో అంటూ స్నేహితున్ని కూర్చోబెట్టి తాను కూర్చున్నాడు.

సుందరం: ఆమెపేరు జ్యోతి, ఒక అభాగ్యురాలు. విధిచేత వంచించబడి, గమ్యం దొరకక సాని కొంపలోకి తల దూర్చింది. అదృష్టంకొద్ది తొలిసారిగా నాకు కానుకగా వచ్చింది.

కిరణ్: ఏమిటిరా నీవంటున్నది. ఒక వేశ్యను తీసుకొచ్చి యింట్లో పెట్టుకొన్నావా. లోకం ఏమనుకుంటుందిరా, అది ఆలోచించావా?

అన్నీ ఆలోచించానురా? ఈ లోకులు ఏవిధంగా తలంచినా ఫరవాలేదు' నాకు జతలేనిబ్రతుకు భారంగా వుంది. నాకు నీడగా వుండటానికి జ్యోతి అండ కోరాను.

అరె సుందరం, నాకు నీవు ప్రాణస్నేహితుడివి, యిన్నిరోజులు నేను బ్రతకడానికికూడ నువ్వే. ఎక్కడో శూన్యంలో నిలబడ్డ నన్ను వెలుగులోకి రప్పించావు. అలాగే? జ్యోతికూడ గమ్యందొరకక శూన్యంలోకి వచ్చింది. వున్న ఒక్క కన్నతల్లి ఆమెను విడిచివెల్లడంతో ఈలోకంలో బ్రతకడం కష్టమయింది. విధిలేక వేశ్యగా మారింది. వేశ్యగా మారిన తొలిరోజే నాకు కానుకగా వచ్చింది. కాని, ఆ చూపుల్లోంచి అనురాగం దొరికింది. నా పోయిన ప్రేయసి ఊహల్లో మెదిలింది. అందుకే అన్నీ నిర్ణయించుకొని మా పెళ్ళి రేపు గుడిలో ఏర్పాటు చేసినాను. నా నిర్ణయం తప్పా? ఒక నిర్భాగ్యురాలికి నీడ నివ్వడం పొరపాటా, చెప్పు సుందరం.

కిరణ్ మాటలు వింటుంటే సుందరానికి ఎంతో ఆనందంగా వుంది. కిరణ్ గుండెల్లో నిండుకొన్న అనురాగానికి, ఔదార్యానికి అభినందించకుండా వుండలేకపోయాడు.

ఒక సామాన్యమానవుడు సానిదానికి నీడ నివ్వడం, పెళ్ళి చేసుకోవడం ఈ జగతిమీద యింతవరకు జరగలేదు కాబోలు.

'భగవాన్ ఈ అపురూపమైన జంటను నీ దివ్యహస్తాలతో దీర్ఘాయువునిచ్చి, నీ నిండుమనస్సుతో దీవించు.'

మనస్సులోనే ఆ దేవున్ని కోరుకున్నాడు సుందరం.

# పసిడికలలు

* రచన: శ్రీ ఎస్. కృష్ణ *

రూమ్‌లో లైటు డిమ్‌గా వెలుగుతోంది. మసకగావున్న కాంతి, బాబు ముఖంపై ప్రతిఫలిస్తోంది. సుచరిత హఠాత్తుగా నిద్ర మేల్కొంది. బాబువంక చూసింది. ఎనిమిదేళ్ళ రవి నిద్రలో నవ్వుకుంటున్నాడు. వాడిమొహంలో ప్రపంచంలోని అమాయకత్వమంతా మూట గట్టుకొని ఉజ్వలంగా ప్రకాశిస్తున్నట్టు కన్పిస్తోంది. మసకవెలుతుర్లో సంతోషంగా నవ్వుకుంటున్న బాబును ముద్దు పెట్టుకుంది సుచరిత. అమ్మ మెడచుట్టూ చేతులువేసి నేను నిన్ను వదలిపెట్టను అని అమ్మను గట్టిగా పెనవేసుకొని నిద్రలోకి జారుకున్నాడు రవి. ఆప్యాయంగా రవిని చూసుకుంటున్న సుచరిత కళ్ళపై తూగు జాలువారింది.

* * *

అమ్మా నా బూట్లు కన్పించడంలేదు.

సుచరిత బాబుకు బూట్లు తొడిగింది. రవీ? నువ్వు బడికి వెళ్ళేటప్పుడు జాగ్రత్త. పుస్తకాలు తీసుకో? చరచరా స్కూలుకెళ్ళి చదువుకో? వీధిలో గొడవ పెట్టుకోకు. ఎన్నో జాగ్రత్తలు ఒకటిగా చెప్పేస్తోంది. రవి ఊకొడుతున్నాడు విసుగ్గా. ఈ జాగ్రత్తలన్నీ ఆ పసిహృదయానికి ప్రతిబంధాలు. అమాయకంగా ఆడుకొనే వయస్సుకుమించిన జాగ్రత్తలు. అందుకేనేమో అన్నింటికి సమానంగా ఊ కొట్టడం చేస్తున్నాడు.

చూడు రవీ? పిల్లలందరూ ఒకేమాదిరిగా ఉండరు. నిన్ను చెట్లెక్కమని అక్కడ ఇక్కడ తిరగమని చెప్తుంటారు. వారి కదలవాటేగాని నువ్వెక్కడికి వెళ్ళకు. సరదాలు ఒక్కోసారి ప్రమాదాల్నికూడా తెస్తాయి.

చివరిమాట అంటున్న సుచరితకళ్ళలో నీలినీడలు, గతం తాలుకు అనుభవాలపాఠాలు హృదయంలో రెపరెపమంటున్నాయి. అది సరే, ఇన్ని జాగ్రత్తలుచెప్పి ఒంటరిగా నిన్ను స్కూలుకు పంపడమెందుకు, నేనే వస్తాను పద. రోజూ నువ్వెందుకు? బాబు కంఠంలో విసుగు.

నువ్వేమో స్కూల్లో పిల్లలందరూ ఎక్కడికిరమ్మంటే అక్కడికి వెళ్ళొస్తుంటావు. రజని, శేఖర్, రాజేశ్ ఇంకా చాలామంది చెట్లెక్కుతారు. వాళ్ళంతా ఎక్కంగా లేనిది నేను వెళ్తేనేగా ప్రమాదాలు వచ్చేది? వాళ్ళంతా బావులలో